# తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011

# మరియు ద్వీప సంరక్షణ ప్రాంత నోటిఫికేషన్, 2011

# తరచుగా అడిగే ప్రశ్నలు

## I సాధారణం

### 1. తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011 అవసరం ఏమిటి?

మన తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, సంరక్షణ నిమిత్తం సమగ్రమైన చర్యలను చేపట్టే లక్ష్యంతో పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ తీర నియంత్రణ ప్రాంత (సిఆర్‌జెడ్) నోటిఫికేషన్‌ను పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 క్రింద 19.2.1991వ తేదీన జారీ చేసింది. అయితే 1991 నోటిఫికేషన్‌ను గత రెండు దశాబ్ధాలుగా అమలు చేయటంలో క్రింది సమస్యలు తలెత్తాయి.

- ప్రధాన భూభాగం లోని 5500 కి.మీ తీరరేఖ, అండమాన్, నికోబార్, లక్షద్వీప్ ద్వీపాల తీరరేఖ 2000 కి.మీలతో కూడిన భారత తీర రేఖ అంతటికీ ఏకరీతిన 1991 నోటిఫికేషన్ నియంత్రణలను విధించింది. జీవ వైవిధ్యం, హైడ్రో డైనమిక్ పరిస్థితులు, జన సంఖ్యాక ధోరణులు, సహజ వనరులు, జియోమార్ఫలాజికల్, భూభౌగోళిక లక్షణాలకు సంబంధించి భారత తీర రేఖలో వైవిధ్యాన్ని పరిగణన లోకి తీసుకోవటంలో ఇది విఫలమైంది.
- 1991 నోటిఫికేషన్‌లో సిఆర్‌జెడ్ క్లియరెన్స్‌లను తీసుకోవటానికి సంబంధించి స్పష్టమైన ప్రక్రియలు లేకపోవటంతో పాటు కాల పరిమితులను కూడా పేర్కొనలేదు. క్లియరెన్స్ దరఖాస్తుల సమర్పణకు ప్రత్యేకంగా ఫార్మాట్‌లు కూడా లేవు.
- క్లియరెన్స్‌ల తర్వాత పర్యవేక్షణ యంత్రాంగం గురించి గానీ, ఉల్లంఘనలపై చర్య తీసుకొనేందుకు అమలు యంత్రాంగం గురించి గానీ 1991 నోటిఫికేషన్‌లో ప్రస్తావన లేదు.
- అలల (ఇంటర్ టైడల్) ప్రాంతంలో, భూభాగం వైపు 500 మీటర్ల లోపు ప్రాంతంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించాలని 1991 నోటిఫికేషన్ భావించింది. భూభాగంలో జరిగే కార్యక్రమాల వలన విడుదల అవుతున్న కాలుష్యాలకు

సంబంధించి చేపట్టవలసిన నిర్దిష్ట చర్యలను 1991 నోటిఫికేషన్‌లో సూచించలేదు.

- 1991 నోటిఫికేషన్‌లోని కట్టుబాటు ధోరణి వలన జీవావరణపరంగా సున్నితమైన తీర ప్రాంతాలలో నివసిస్తున్న వ్యక్తులు / కమ్యూనిటీలకు కష్టాలు ఎదురయ్యాయి.
- ముంబాయిలో భద్రత లేని భవనాలలో, మురికివాడలలో నివసిస్తున్న వారు, కేరళ లోని బ్యాక్ వాటర్స్ లోని ద్వీపాలలో నివసిస్తున్న కమ్యూనిటీలు, గోవా లోని తీరం వెంట నివసించే స్థానిక కమ్యూనిటీలు, ఇతర తీర ప్రాంత సాంప్రదాయక నివాసితులు ఉన్నారు.
- వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, ఎన్‌జిఓలు చేసిన విజ్ఞప్తుల మేరకు 1991 నోటిఫికేషన్‌లో దాదాపు 25 సార్లు సవరణలను చేయటం జరిగింది. దీనికి తోడు, పర్యావరణం, అడవుల మంత్రిత్వ శాఖ కొన్ని ప్రొవిజన్‌లకు సంబంధించిన వివరణలతో ఎన్నో కార్యాలయ ఉత్తర్వులను జారీ చేసింది. 1991 నోటిఫికేషన్‌లో తరచుగా చేసిన మార్పులను 2011 నోటిఫికేషన్‌లో పొందుపర్చటం జరిగింది.

2011 నోటిఫికేషన్ పైన పేర్కొన్న అంశాలన్నిటినీ సమగ్రంగా పరిగణన లోకి తీసుకొంది. తీర ప్రాంత నియంత్రణపై డాక్టర్ స్వామినాథన్ అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ఇచ్చిన 'ఫైనల్ ఫ్రాంటియర్' నివేదికలో చేసిన సిఫార్సులు, తీర ప్రాంత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో నిర్వహించిన సంప్రదింపుల ఫలితాలను ఈ నోటిఫికేషన్ పరిగణించింది. గోవా, చెన్నై, పూరి, కొచ్చి, ముంబాయిలలో నిర్వహించిన సంప్రదింపు సమావేశాలలో మినిస్టర్ ఆఫ్ స్టేట్ (ఐ/సి) అధ్యక్షత వహించారు.

## 2. తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011 లక్ష్యాలు ఏమిటి?

తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011 ప్రధాన లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి :

- జాలర్ల కమ్యూనిటీలకు, తీర ప్రాంతాలలో నివసించే స్థానిక కమ్యూనిటీలకు జీవనోపాధి భద్రతను కల్పించటం
- తీర ప్రాంతాల పరిరక్షణ, సంరక్షణ
- తీర ప్రాంతాలలో సహజ విపత్తుల వలన కలిగే హాని, గ్లోబల్ వార్మింగ్ వలన సముద్ర మట్టం పెరగటం వంటి ప్రమాదాలను పరిగణన లోకి తీసుకొంటూ శాస్త్రీయ నియమాల ఆధారంగా సుస్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించటం

# II. 2011 నోటిఫికేషన్ క్రింద సిఆర్‌జెడ్ ప్రాంతాల గుర్తింపు, వర్గీకరణ

## 1. 2011 నోటిఫికేషన్ క్రింద తీర ప్రాంతాలను ఏ విధంగా వర్గీకరణ చేయటం జరిగింది?

1991 నోటిఫికేషన్‌లో సిఆర్‌జెడ్ ప్రాంతాలను సిఆర్‌జెడ్ -I (జీవావరణపరంగా సున్నితమైన ప్రాంతాలు), సిఆర్‌జెడ్ - II (నిర్మాణ ప్రాంతాలు), సిఆర్‌జెడ్ - III (గ్రామీణ ప్రాంతాలు), సిఆర్‌జెడ్ - IV (నీటి ప్రాంతాలు)గా వర్గీకరించటం జరిగింది. 2011 నోటిఫికేషన్‌లో ఈ వర్గీకరణనే కొనసాగించటం జరిగింది. అయితే సిఆర్‌జెడ్ IVలో సరిహద్దు జలాల పరిధిలోని సముద్ర భాగం వరకు ఉన్న నీటి ప్రాంతాలు, అలల ప్రభావానికి లోనయ్యే జలాశయాలను కూడా జత చేయటం జరిగింది.

పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986లో భాగంగా అండమాన్, నికోబార్, లక్షద్వీప్ ద్వీపాల సంరక్షణకు తొలిసారిగా ప్రత్యేకంగా ద్వీప సంరక్షణ ప్రాంత నోటిఫికేషన్ ముసాయిదాను జారీ చేయటం జరిగింది.

## 2. సిఆర్‌జెడ్ - I విభాగంలోకి వచ్చే తీర ప్రాంతాలు ఏవి?

సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2011లో సిఆర్‌జెడ్ - I విభాగం లోకి వచ్చే ప్రాంతాలను స్పష్టంగా పేర్కొనటం జరిగింది : -

(i) జీవావరణపరంగా సున్నితమైన ప్రాంతాలు, తీర ప్రాంత సమగ్రతను కొనసాగించటంలో ప్రాథమికమైన పాత్రను పోషించే జియోమార్ఫలాజికల్ లక్షణాలు

- మడ అడవులు, ఒకవేళ మడ అడవుల విస్తీర్ణం 1000 చదరపు మీటర్ల కంటే ఎక్కువగా ఉంటే, 50 మీటర్ల బఫర్ విస్తీర్ణాన్ని కల్పించటం జరుగుతుంది.
- కొరల్స్, కొరల్ రీఫ్స్, వాటితో ముడిపడివున్న జీవ వైవిధ్యం
- ఇసుక దిబ్బలు
- జైవికంగా చురుకుగా ఉన్న మడ్‌ఫ్లాట్‌లు
- జాతీయ ఉద్యానవనాలు, మెరైన్ పార్కులు, వన్య ప్రాణి అభయారణ్యాలు, రిజర్వు అడవులు, వన్యప్రాణి ఆవాసాలు, వన్య ప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 (53 ఆఫ్

1972), అటవీ (సంరక్షణ) చట్టం, 1980 (69 ఆఫ్ 1980), లేదా పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 (29 ఆఫ్ 1986), క్రింది వాటితో కూడిన బయోస్ఫియర్‌లు

- ఉప్పు నీటి కయ్యలు
- తాబేళ్లు గుడ్లు పెట్టే ప్రాంతాలు
- హార్స్‌షూ క్రాబ్ ఆవాసాలు
- సీ గ్రాస్ బెడ్స్
- పక్షులు గుడ్లు పెట్టే ప్రాంతాలు
- పురాతత్వ సంబంధ ప్రాధాన్యత, వారసత్వ సంపద ప్రాధాన్యత ఉన్న నిర్మాణాలు లేదా ప్రాంతాలు

(ii) లో టైడ్ లైన్, హై టైడ్ లైన్‌ల మధ్య ఉన్న ప్రాంతం

## 3. సిఆర్‌జెడ్ - I లో అనుమతించదగిన కార్యక్రమాలు ఏవి?

కాలక్రమేణా సవరణల ద్వారా 1991 నోటిఫికేషన్‌లో అనుమతించిన కార్యక్రమాలను 2011 నోటిఫికేషన్‌లోనూ అనుమతించటం జరిగింది. ఇవి క్రింది విధంగా ఉన్నాయి :

(i) సిఆర్‌జెడ్ -I లో క్రిందివి మినహా ఏ కొత్త నిర్మాణానికీ అనుమతి ఉండదు.

- అణు శక్తి విభాగానికి సంబంధించిన ప్రాజెక్టులు
- పైప్‌లైన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్‌లతో సహా కన్వేయింగ్ వ్యవస్థలు
- సిఆర్‌జెడ్ -1 లో అనుమతించే కార్యక్రమాలకు అవసరమైన సదుపాయాలు
- భారతీయ వాతావరణ శాఖ తుపాను కదలికలను తెలుసుకొనేందుకు, పర్యవేక్షించేందుకు వీలుగా వాతావరణ రాడార్‌లను ఏర్పాటు చేయటం
- ఎల్‌టిఎల్, హెచ్‌టిఎల్‌ల మధ్య అలల ప్రవాహానికి అడ్డంకి కాకుండా ట్రాన్స్ హార్బర్ సీ లింక్, స్టిల్ట్‌లు, లేదా పిల్లర్‌లపై రోడ్ల నిర్మాణం
- కేవలం నవీ ముంబాయిలో ముందుగా అనుమతి ఇచ్చిన ప్రకారం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు అభివృద్ధి చేయటం

(ii) లో టైడ్ లైన్, హై టైడ్ లైన్‌ల మధ్య జీవావరణపరంగా సున్నితం కాని ప్రాంతాలలో, క్రింది వాటిని అనుమతించవచ్చు;

- సహజ వాయువు అన్వేషణ, వెలికితీత

- బయోస్ఫియర్ రిజర్వ్‌లలో సాంప్రదాయకంగా నివసిస్తున్న వారి అవసరాలను తీర్చేందుకు డిస్పెన్సరీలు, పాఠశాలలు, వాన నీటి షెల్టర్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, వంతెనలు, రహదారులు, జెట్టీలు, నీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థలను సిజెడ్ఎంఎ అనుమతితో నిర్మించవచ్చు.
- సముద్రపు నీటి నుంచి సూర్య శక్తి ద్వారా ఉప్పును పండించటం
- డీశాలినేషన్ ప్లాంట్లు
- ఖాద్య తైలాలు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి హానికరం కాని కార్గోను నోటిఫైడ్ పోర్టులలో నిల్వ చేయటం
- అలల ప్రవాహానికి అడ్డు కాని రీతిలో స్తంభాలు లేదా స్టిల్ట్‌లపై రహదారులు, ట్రాన్స్ - హార్బర్ సీ లింక్‌లను నిర్మించటం

## 4. సిఆర్‌జెడ్ -II విభాగంలోకి వచ్చే తీర ప్రాంతాలు ఏవి?

తీర రేఖ వరకు లేదా అతి సమీపం వరకు అభివృద్ధి చెంది మున్సిపాలిటీ పరిధి లోకి వచ్చే ప్రాంతాలను సిఆర్‌జెడ్ II ప్రాంతాలుగా నోటిఫికేషన్‌లో నిర్వచించటం జరిగింది.

## 5. సిఆర్‌జెడ్ - II ప్రాంతాల్లో అనుమతించదగిన కార్యక్రమాలు ఏవి?

అప్పటికే ఉన్న రహదారులు, అధీకృత నిర్మాణాల నుంచి భూభాగం వైపునకు లేదా అధీకృత నిర్మాణాలు లేనప్పుడు హానిరేఖ నుంచి భూభాగం వైపునకు మాత్రమే భవనాలను అనుమతించటం జరుగుతుంది. డీశాలినేషన్ ప్లాంట్‌లు, హానికరం కాని కార్గో నిల్వ వంటి ఇతర కార్యక్రమాలను కూడా అనుమతిస్తారు. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2011లో పేర్కొన్న మురికివాడల పునర్నిర్మాణ, శిధిల భవనాల పునరభివృద్ధి వంటివి మినహా ఇతర నిర్మాణ ప్రాజెక్టుల ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్, ఫ్లోర్ ఏరియా రేషియో 19.2.1991 నాటి ప్రకారం ఉండాలి.

## 6. సిఆర్‌జెడ్ -III విభాగంలోకి వచ్చే తీర ప్రాంతాలు ఏవి? ఈ ప్రాంతాలలో అనుమతించే కార్యక్రమాలు ఏవి?

సిఆర్‌జెడ్ -I, సిఆర్‌జెడ్ -II లకు చెందని, తక్కువ మార్పులకు లోనయిన ప్రాంతాలు. చెప్పుకోదగిన రీతిలో అభివృద్ధి చెందని పట్టణ, గ్రామీణ ప్రాంతాలు విభాగం సిఆర్‌జెడ్ -III లోకి వస్తాయి.

సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 ప్రకారం సిఆర్‌జెడ్ -III లో అనుమతించిన అన్ని కార్యక్రమాలను దీనిలో అనుమతించటం జరిగింది. హెచ్‌టిఎల్ నుంచి 0 - 200 మీటర్ల పరిధిని 'అభివృద్ధి చేయకూడని ప్రాంతం' గా పేర్కొంటూ, దానిలో ఏ విధమైన నిర్మాణాలను అనుమతించటం

జరగదు. వ్యవసాయం, పండ్ల తోటల పెంపకం, తోటలు, పచ్చిక మైదానాలు, ఉద్యాన వనాలు, క్రీడా స్థలాలు, అడవులు, అణు శక్తి విభాగానికి చెందిన ప్రాజెక్టులు, అరుదుగా లభించే ఖనిజాల మైనింగ్, సముద్రపు నీటి నుంచి ఉప్పు తయారీ, పెట్రోలియం ఉత్పత్తుల రీ గ్యాసిఫికేషన్, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ల స్వీకరణ, నిల్వల సదుపాయాలు, సాంప్రదాయేతర శక్తి వనరుల నుంచి విద్యుదుత్పాదనకు సదుపాయాలు, మరికొన్ని ఇతర ప్రజా సదుపాయాలను ఈ జోనులో అనుమతించవచ్చు.

200-500 మీటర్ల హెచ్‌టిఎల్ పరిధి మధ్యలో స్థానిక కమ్యునిటీలు ఇళ్ళ నిర్మాణం చేయడానికి, ఇళ్ళను పునరుద్ధరించడం/బాగుచేయించుకోవడం, నవీ ముంబైలో నూతనంగా నిర్మించే (గ్రీన్ ఫీల్డ్) విమానాశ్రయంతో సహా పర్యాటక ప్రాజుక్టులు, పెట్రోలు ఉత్పత్తులను స్వీకరించడం, నిల్వ చేయడం, పెట్రోలియం ఉత్పత్తులు, ద్రవ రూపంలోని సహజ వాయువు డి గ్యాసిఫికేషన్, హానికారకం కాని కార్గో నిల్వ, సముద్రం నీటిని శుద్ధి చేసే ప్లాంటులు, సాంప్రదాయేతర శక్తి వనరుల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వవచ్చు.

### 7. సిఆర్‌జెడ్ -IV విభాగంలోకి వచ్చే అర్హత కలిగిన తీర ప్రాంతాలు ఏవి?

లో టైడ్ లైన్ నుంచి సముద్రం వైపునకు సరిహద్దు జలాల పరిమితుల వరకు, అలల ప్రభావానికి లోనయ్యే జలాశయాలతో సహా, ఉన్న నీటి ప్రాంతం సిఆర్‌జెడ్ - IV విభాగం లోకి వస్తుంది.

### 8. సిఆర్‌జెడ్ -IV లో అనుమతించే కార్యక్రమాలు ఏవి?

స్థానిక కమ్యూనిటీలు సాంప్రదాయకంగా చేపలు పట్టటం, సంబంధిత ఇతర కార్యక్రమాలపై సిఆర్‌జెడ్ -IV లో ఏవిధమైన నియంత్రణలు వుండవు. అయితే, శుద్ధి చేయని మురికి నీరు, ఉద్గారాలు, ఘన వ్యర్థాలను ఈ ప్రాంతాలలో వదిలేందుకు లేదా గుమ్మరించేందుకు అనుమతి లేదు. నగరాల నుంచి వెలువడుతున్న మురికి నీటి శుద్ధికి సమగ్రమైన ప్రణాళికలను నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి సంవత్సరం లోపుగా రూపొందించి, ఆ తర్వాత రెండు సంవత్సరాల లోగా అమలు చేయాలి.

## III. జాలర్ల కమ్యూనిటీలకు ప్రత్యేక ఏర్పాట్లు

## 1. 2011 నోటిఫికేషన్‌లో జాలరుల కమ్యూనిటీలకు లబ్ధి చేకూర్చే కొత్త ఏర్పాట్లు ఏవి?

జాలర్ల కమ్యూనిటీలు తీర ప్రాంతాలలో సాంప్రదాయకంగా నివసిస్తూ ఉంటారు కనుక సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2011ను రూపొందిస్తున్నప్పుడు వారికి ప్రాధాన్యతను ఇవ్వటం జరిగింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఒక లక్ష్యం ఈ విధంగా ఉంది - “తీర ప్రాంతాలలో నివసిస్తున్న జాలర్లు, ఇతర స్థానిక కమ్యూనిటీలకు జీవనోపాధి భద్రతను కల్పించటం .... తీర ప్రాంతాలలో సహజ విపత్తులు, గ్లోబల్ వార్మింగ్ వలన సముద్ర మట్టం పెరగటం వంటి ప్రమాదాలను పరిగణిస్తూ శాస్త్రీయ నియమాల ఆధారంగా సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించటం”.

జాలర్ల కమ్యూనిటీలకు సంబంధించి 2011 నోటిఫికేషన్‌లో పొందుపరిచిన ప్రొవిజన్‌లు :-

(i) 12 నాటికల్ మైళ్ళ వరకు ఉన్న నీటి విస్తీర్ణం, అలల ప్రభావానికి గురయ్యే జలాశయాలను తీర నియంత్రణ జోన్ లోకి తీసుకురావటం జరిగింది. దీని వలన -

- చేపలు, వాటి జీవావరణ వ్యవస్థకు ప్రమాదం వాటిల్లకుండా చేసేందుకు, శుద్ధి చేయని మురికినీరు, ఉద్గారాల విడుదల, ఘన వ్యర్థాలను పడవేయటాన్ని నియంత్రించటం

- కోరల్స్, కోరల్ రీఫ్స్, వాటితో ముడిపడి వున్న జీవ వైవిధ్యాన్ని కలిగివుండే సముద్ర ప్రాంత ఆవాసాలను పరిరక్షించటం, సంరక్షించటం; చేపలు, ఇతర జలచరాల సంతానోత్పత్తి కేంద్రాలుగా నిలిచే సముద్ర అభయారణ్యాలు, బయోస్ఫియర్ రిజర్వ్‌లు, సీ గ్రాస్ బెడ్‌లను పరిరక్షించటం
- చేపలపై తీవ్ర ప్రభావం చూపే కార్యక్రమాలైన తవ్వకాలు, ఇసుక తవ్వకాలు, ఓడల నుంచి వ్యర్థాల విడుదల, గ్రొయెన్స్, బ్రేక్‌వాటర్స్ నిర్మాణాలను రిక్లమేషన్‌తో సహా సముద్ర, తీర ప్రాంత జలాల్లో చేపట్టకుండా నియంత్రించటం
  జాలర్ల కమ్యూనిటీకి చెందిన ఆస్థులు, వారి జీవనోపాధులపై ప్రభావం చూపేశీతోష్ణస్థితి మార్పులు, విపత్తు సంఘటనలకు సంబంధించి తీర, సముద్ర జలాల అధ్యయనాలను చేపట్టటం

ఈ ప్రాంతంలో **సాంప్రదాయ జాలర్ల కమ్యూనిటీల చేపల వేట, సంబంధిత కార్యక్రమాలపై ఏ విధమైన నియంత్రణలను విధించటం లేదని** గమనించాలి.

(ii) ప్రాథమికంగా మానవ కార్యకలాపాల వలన దేశంలోని ఎన్నో తీర ప్రాంతాలలో కోత

ఎక్కువై జాలర్లు, వారి నివాస యూనిట్లు ప్రమాదంలో చిక్కుకొంటున్నాయి. తీవ్రంగా, మధ్యస్థంగా, తక్కువగా క్షయానికి గురవుతున్న తీర ప్రాంతాలను గుర్తించి వర్గీకరణ చేసిన తర్వాత తీర ప్రాంతాలలో మానవ కార్యకలాపాలపై నియంత్రణలను విధించటం జరుగుతుంది.

(iii) జాలర్ల కమ్యూనిటీలకు అవసరమైన మౌలిక సదుపాయాలను స్పష్టంగా పేర్కొంటూ తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలను రూపొందించాలి. జలాశయాలలో చేపల వేట ప్రాంతాలు, చేపల సంతానోత్పత్తి కేంద్రాలను కూడా స్పష్టంగా గుర్తించాలి.

(iv) భాగస్వాముల నుంచి తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికల ముసాయిదాలపై అభిప్రాయాలను తీర ప్రాంత నిర్వహణ అథారిటీ ఆహ్వానించాలని 2011 నోటిఫికేషన్ పేర్కొంటోంది. దీని వలన తొలిసారిగా జాలర్లతో సహా స్థానిక కమ్యూనిటీలకు సిజెడ్ఎంపిల తయారీలో పాల్గొనటం సాధ్యమవుతుంది.

(v) సిఆర్‌జెడ్ -III ప్రాంతంలో స్థానిక జాలర్ల కమ్యూనిటీలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నోటిఫికేషన్ అవకాశం కల్పిస్తుంది.

(vi) స్థానిక టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్స్‌కు అనుగుణంగా జాలర్లతో సహా స్థానిక కమ్యూనిటీల నివాస గృహాల పునర్నిర్మాణం, బాగుచేయించటానికి అనుమతి ఉంది.

(vii) సిఆర్‌జెడ్ -III ప్రాంతాలలో 0-200 మీటర్ల పరిధిని 'అభివృద్ధి చేయకూడని ప్రాంతం' గా పేర్కొన్నప్పటికీ, జాలర్లతో సహా సాంప్రదాయ తీర ప్రాంత కమ్యూనిటీల నివాస యూనిట్ల అవసరాలను తీర్చేందుకు ఎన్‌డిజెడ్‌ను 100 మీటర్లకు తగ్గించటం జరిగింది. కనుక రాష్ట్ర ప్రభుత్వం, ఎంఓఇఎఫ్‌ల అనుమతితో సముద్ర తీరం వెంట హై టైడ్ లైన్‌కు 100-200 మీటర్ల దూరంలో ఆయా కమ్యూనిటీలు నివాస యూనిట్లను నిర్మించుకోవచ్చు.

## 2. జాలర్ల కమ్యూనిటీ కోసం 2011 నోటిఫికేషన్‌లో రాష్ట్రాలకు ప్రత్యేకంగా పేర్కొన్న ఏర్పాట్లు ఏమిటి?

మహారాష్ట్ర, గోవా, కేరళ, సుందర్‌బన్, జీవావరణపరంగా సున్నితమైన ఇతర ప్రాంతాలలో తీరం వెంట నివసించే జాలర్ల కమ్యూనిటీలకు ప్రత్యేక ఏర్పాట్లను కల్పించటం జరిగింది.

**గ్రేటర్ ముంబాయి :** గ్రేటర్ ముంబాయిలో నివసిస్తున్న సాంప్రదాయక జాలర్ల కమ్యూనిటీ (కొలివాడ)ల కొరకు నోటిఫికేషన్‌లో ప్రత్యేక సదుపాయాన్ని కల్పించటం జరిగింది. సంబంధిత ప్రాంతాన్ని గుర్తించి, సిఆర్‌జెడ్-IIIగా ప్రకటించటంతో పాటు స్థానిక టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌లకు అనుగుణంగా నిర్మాణ, పునర్నిర్మాణ అభివృద్ధి పనులను చేపట్టేందుకు

అనుమతి ఇచ్చారు.

**గోవా :** గోవా ప్రభుత్వం గోవా తీరప్రాంతం అంతటా సర్వే చేసి జాలర్ల గ్రామాలను మ్యాప్ చేస్తుంది. చేపల వేట, సంబంధిత కార్యకలాపాలకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించటం జరుగుతుంది. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991 ప్రకారం, సంబంధిత అధికారుల నుంచి అనుమతులను తీసుకోనప్పుడు, సిఆర్‌జెడ్ ప్రాంతాలలో స్థానిక కమ్యూనిటీల ఇళ్ల విస్తరణ/ పునర్నిర్మాణం/ బాగుచేయించటం వంటి కార్యక్రమాలు నోటిఫికేషన్ ఉల్లంఘనగా పరిగణించటం జరిగేది. అటువంటి యూనిట్ల (సుమారు 5000)ను కూల్చివేయాలంటూ బొంబాయి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే 2011 నోటిఫికేషన్ ప్రకారం సిఆర్‌జెడ్ ప్రాంతాలలో స్థానిక కమ్యూనిటీల నిర్మాణాల పునర్నిర్మాణం, బాగు చేయించటానికి అనుమతి ఇస్తోంది.

**కేరళ :** కేరళలో సిఆర్‌జెడ్ ప్రాంతాన్ని భూభాగం వైపు హై టైడ్ లైన్ (హెచ్‌టిఎల్) నుంచి 50 మీటర్ల వరకు తగ్గించటం జరిగింది. దీనిని 'అభివృద్ధి చేయకూడని ప్రాంతం'గా ప్రకటించి, కొత్త నిర్మాణాలను వేటినీ అనుమతించరు. అయితే ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక కమ్యూనిటీల నివాస గృహాలను బాగుచేయించటం, పునర్మించటం చేయవచ్చు. ఫిషింగ్ జెట్టీ, చేపలను ఎండబెట్టుకొనేందుకు యార్డులు, వలలను బాగుచేసుకొనే యార్డులు, సాంప్రదాయ విధానాలలో చేపల ప్రాసెసింగ్, పడవల నిర్మాణ యార్డులు, ఐస్ ప్లాంట్లు, బోటు రిపేర్లు వంటి తీరం ఒడ్డున అవసరమైన సదుపాయాలను 0-50 మీటర్ల ప్రాంతంలో నిర్మించుకోవచ్చు. హెచ్‌టిఎల్ నుంచి భూభాగం వైపునకు 50 మీటర్ల ఆవల స్థానిక కమ్యూనిటీలు సంబంధిత స్థానిక పంచాయతీ అనుమతితో నిర్మించుకోవచ్చు.

**సుందర్‌బన్ :** సుందర్‌బన్, జీవావరణ పరంగా సున్నితమైన ఇతర ప్రాంతాల్లో అభివృద్ధిని నియంత్రించేందుకు, స్థానిక కమ్యూనిటీలకు లబ్ధి చేకూరేలా ఈ ప్రాంతాల సంరక్షణ, పరిరక్షణ చర్యలు చేపట్టేందుకు కమ్యూనిటీలతో సంప్రదింపుల ద్వారా సమగ్ర నిర్వహణ ప్రణాళిక (ఐఎంపి)లను తయారు చేయాలి. జీవావరణపరంగా సున్నితమైన ప్రాంతాలలో నివసిస్తున్న జాలర్లతో సహా స్థానిక కమ్యూనిటీల ఇళ్ల అవసరాలను ఐఎంపిలలో పరిగణించటం జరుగుతుంది.

## IX. కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు చర్యలు

### 1. తీర ప్రాంతాలు / తీర జలాల్లో కాలుష్య నివారణకు 2011 నోటిఫికేషన్‌లో ఉన్న ప్రొవిజన్‌లు ఏమిటి?

తీర ప్రాంతాలు / తీర జలాల్లో కాలుష్య నివారణకు చేపట్టవలసిన చర్యల గురించి 2011 నోటిఫికేషన్ పేర్కొంది. వ్యర్థాలు, ఉద్గారాలను తీర జలాల్లోకి విడుదల చేయటం నిషేధిత చర్య. అన్ని తీర ప్రాంత రాష్ట్రాలు క్రింది చర్యలను చేపట్టాలి :

- శుద్ధి చేయని వ్యర్థాలు, ఉద్గారాలను విడుదల చేసే ప్రస్తుత పద్ధతులకు దశల వారీగా రెండు సంవత్సరాల లోపుగా స్వస్థి చెప్పాలి.
- నోటిఫికేషన్ విడుదల అయిన సంవత్సరం లోపుగా ఘన వ్యర్థాలను గుమ్మరించే విధానాన్ని దశల వారీగా ఆపి వేయాలి.
- తీర ప్రాంతాలలో, తీర జలాలలో కాలుష్య నివారణకు నిర్ణీత కాల వ్యవధిలో చేపట్టేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి.
- కార్యాచరణ ప్రణాళికను ఎంఓఇఎఫ్‌కు సమర్పించిన తర్వాత, ఎంఓఇఎఫ్ సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది.

# V. అనుమతుల పద్ధతులు

### 1. 2011 నోటిఫికేషన్‌లో సూచించిన అనుమతుల పద్ధతులు ఏమిటి?

1991 నోటిఫికేషన్‌లో సిఆర్‌జెడ్ క్లియరెన్స్ పొందేందుకు అనుసరించవలసిన పద్ధతులను పేర్కొనలేదు. అలా కాక 2011 నోటిఫికేషన్‌లో ఆయా క్లియరెన్స్‌లకు అనుసరించవలసిన పద్ధతులను క్రింది విధంగా పేర్కొనటం జరిగింది :

(i) ప్రాజెక్టు అధికారులు సంబంధిత రాష్ట్ర / యుటి సిజెడ్ఎంఎలకు క్రింది డాక్యుమెంట్లు / నివేదికలతో ప్రతిపాదనను సమర్పించాలి, -

- ఫారం - 1 (నోటిఫికేషన్ లోని అనుబంధం-IV)
- సముద్ర, భూతల ఇఐఎతో సహా రాపిడ్ పర్యావరణ ప్రభావాల అంచనా (ఇఐఎ) నివేదిక. ఎప్పటికప్పుడు ఎంఓఇఎఫ్ జారీ చేసే మార్గదర్శకాల ప్రకారం సమగ్ర ఇఐఎ, పోర్టు, ఫోర్‌షోర్ ప్రాజెక్టుల సంచిత అధ్యయన నివేదిక
- విపత్తుల నిర్వహణ నివేదిక, ప్రమాద నిర్వహణ నివేదిక
- హెచ్‌టిఎల్, ఎల్‌టిఎల్‌లను సూచిస్తూ అధీకృత ఏజెన్సీ డీమార్కేట్ చేసిన (1: 4000

స్కేలు) సిఆర్‌జెడ్ మ్యాప్

- పైన పేర్కొన్న మ్యాప్‌పై సూపర్ ఇంపోజ్ చేసిన ప్రాజెక్ట్ లేఅవుట్
- సాధారణంగా ప్రాజెక్టు ప్రాంతం చుట్టూ 7 కి.మీ వ్యాసార్థ దూరాన్ని చూపుతూ సిఆర్‌జెడ్ మ్యాప్ ఉండాలి.
- సిఆర్‌జెడ్ మ్యాప్‌లో సిఆర్‌జెడ్-I, II, III, IV ప్రాంతాలను చూపాలి.
- ఉద్గారాలు, ఘన వ్యర్థాలు, మురికి నీరు వంటి కాలుష్యాలు వెలువడే ప్రాజెక్టులు సంబంధిత కాలుష్య నియంత్రణ బోర్డు లేదా కమిటీల నుంచి నిరభ్యంతర ధృవీకరణ పత్రాలను సమర్పించాలి. (తీర ప్రాంతాలలో కాలుష్యాన్ని కనీస స్థాయికి తగ్గించే లక్ష్యంతో కాలుష్య నియంత్రణ బోర్డులు లేదా కమిటీల నుంచి ఎన్ఓసి పొందటం తప్పనిసరి చేయటం జరిగింది.)

(ii) సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, అనుమతి పొందిన సిజెడ్ఎంపిలకు అనుగుణంగా ఈ పత్రాలను సిజెడ్ఎంఎ పరిశీలించి, ఆయా పత్రాలు అందిన అరవై రోజుల లోపుగా క్రింది వారికి సిఫార్సులు చేస్తుంది.

- ప్రాజెక్టుకు ఇఐఎ నోటిఫికేషన్, 2006 వర్తిస్తే ఎస్ఇఎసి లేదా ఇఎసికి;
- సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ వర్తించే ప్రాజెక్టులకు సంబంధించి ఎంఓఇఎఫ్ లేదా రాష్ట్ర ప్రభుత్వానికి.

(iii) సంబంధిత సిజెడ్ఎంఎ సిఫార్సుల ఆధారంగా ఎంఓఇఎఫ్ లేదా రాష్ట్ర ప్రభుత్వాలు అరవై రోజుల లోపు పరిగణిస్తాయి.

## 2. ఈ క్లియరెన్స్ ఎంత కాలం వరకు వర్తిస్తుంది?

2011 నోటిఫికేషన్ ప్రకారం ఇచ్చిన తేదీ నుంచి క్లియరెన్స్‌లు అయిదు సంవత్సరాల వరకు చెల్లుతాయి.

**3. క్లియరెన్స్‌ల తర్వాత పర్యవేక్షణ యంత్రాంగం ఎలా ఉంటుంది?**

ప్రాజెక్టులకు 2011 నోటిఫికేషన్ ప్రకారం క్లియరెన్స్‌లను ఇచ్చిన తర్వాత, క్రింద చర్యలను చేపట్టవలసి ఉంటుంది :

పర్యావరణ అనుమతులను ఇచ్చేందుకు నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ అర్థ వార్షిక నివేదికలను ప్రతి సంవత్సరం 1 జూన్, 31 డిసెంబర్ తేదీలలో సంబంధిత నియంత్రణా అధారిటీకి హార్డ్, సాఫ్ట్ కాపీలలో సమర్పించాలి.

ఆ విధంగా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ సమర్పించిన నివేదికలు పబ్లిక్ డాక్యుమెంట్లు గా

ఉంటాయి.
సంబంధిత నియంత్రణా అథారిటీకి దరఖాస్తు చేసిన ఏ వ్యక్తికి అయినా వాటి కాపీలను ఇవ్వటం జరుగుతుంది.
తాజా కంప్లయిన్స్ నివేదికను సంబంధిత నియంత్రణా అథారిటీ వెబ్‌సైట్‌లో ఉంచటం జరుగుతుంది. అనుమతి ఇచ్చిన అయిదు సంవత్సరాల వరకు ఇది వర్తిస్తుంది.

## 1. 2011 నోటిఫికేషన్ క్రింద సూచించిన అమలు యంత్రాంగం ఏమిటి?

సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991లో ఏ విధమైన అమలు యంత్రాంగాన్ని సూచించలేదు. నోటిఫికేషన్‌లో ఇది ప్రధానమైన లోపం కావటంతో పాటు ఎక్కువ సంఖ్యలో ఉల్లంఘనలు చోటుచేసుకొనేందుకు కారణమైంది. సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2011లో నోటిఫికేషన్‌ను ఉల్లంఘిస్తే తీసుకొనే చర్యలు, కాల వ్యవధిని పేర్కొనటం జరిగింది. రాష్ట్ర స్థాయి లోని సిజెడ్ఎంఎలు, కేంద్ర స్థాయి లోని ఎన్‌సిజెడ్ఎంఎలను నిర్ణీత కాల వ్యవధిలో బలోపేతం చేసి నోటిఫికేషన్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎంఓఇఎఫ్ చర్యలు తీసుకొంటుంది. తగిన తాజా మ్యాపులు, శాటిలైట్ చిత్రాలు, సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా 2011 నోటిఫికేషన్ వెలువడిన నాలుగు నెలల లోపు ఉల్లంఘనలను గుర్తించి, ఆపై నాలుగు నెలల లోపు పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986కు అనుగుణంగా చర్యలను తీసుకొనటం జరుగుతుంది.

## 2. పారదర్శకత విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

సిజెడ్ఎంఎల కార్యకలాపాలలో పారదర్శకతను పాటించేందుకు తీర ప్రాంత నిర్వహణ అథారిటీ వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసి, దానిలో అజెండాలు, మినట్‌లు, తీసుకున్న నిర్ణయాలు, క్లియరెన్స్ లేఖలు, ఉల్లంఘనలు, తీసుకున్న చర్యలు, కోర్టు కేసుల వివరాలతో పాటు సిజెడ్ఎంపీలను ఉంచాలి. (ఈ అవకాశాన్ని సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 1991లో కల్పించలేదు)

# జ॥ ప్రత్యేక తీర ప్రాంతాలకు ప్రత్యేక ప్రావిజన్‌లు

## 1. ప్రత్యేకంగా పరిగణించవలసిన ప్రాంతాలు ఏవి?

పర్యావరణ వైవిధ్యం, సామాజిక-ఆర్థిక పరిస్థితులు, అభివృద్ధికి సంబంధించిన వత్తిళ్లు వంటి వాటితో సంబంధం లేకుండా దేశమంతటా వున్న తీర ప్రాంతాలకు ఏకరీతి నియంత్రణలను 1991 నోటిఫికేషన్‌లో పేర్కొనటం జరిగింది. మురికివాడల్లో నివసిస్తున్న ప్రజలు, ముంబాయిలో పాత, సురక్షితం కాని భవనాలలో నివసిస్తున్న వారు, కేరళలో బ్యాక్‌వాటర్స్ లోని ద్వీపాలలో నివసిస్తున్న వారు, గోవా తీరప్రాంతంలో నివసించే స్థానిక కమ్యూనిటీలు, జీవావరణపరంగా సున్నితమైన సుందర్‌బన్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు - ఇలా భిన్నమైన సమస్యలను ఎదుర్కొనే ప్రజల కోసం 2011 నోటిఫికేషన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు కల్పించటం జరిగింది.

## 2. గ్రేటర్ ముంబాయికి కేటాయించిన ప్రత్యేక ఏర్పాట్లు ఏవి?

ముంబాయిలోని ప్రత్యేక పర్యావరణ, సామాజికాంశాలను దృష్టిలో ఉంచుకొని క్రింది ప్రొవిజన్‌లను కల్పించటం జరిగింది :

**ఎ. సిఆర్‌జెడ్-I ప్రాంతాలు :**

- అలల ప్రవాహానికి అడ్డం కాని రీతిలో, అనుమతించిన అన్ని రహదారులను, లింక్‌లను సిల్ట్‌లపై నిర్మించాలి.
- పై నిర్మాణ ప్రక్రియలో దెబ్బతిన్న / కొట్టివేసిన మడ అడవులకు ఐదు రెట్ల సంఖ్యలో నాటాలి.
- నోటిఫికేషన్ ఇచ్చిన ఒక సంవత్సరం లోపు, అన్ని మడ అడవుల ప్రాంతాలను మ్యాప్ చేసి, నోటిఫై చేసి, సంరక్షణ చర్యలను చేపట్టాలి. ఘన వ్యర్థాల తొలగింపు స్థలాలకు ప్రత్యామ్నాయంగా సిఆర్‌జెడ్ వెలుపల ఏర్పాటు చేయాలి. హానిరేఖకు సముద్రం వైపునకు వున్న ఆవాసాలు, నిర్మాణాల సంరక్షణకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి.

**బి. సిఆర్‌జెడ్-II ప్రాంతాలు :**

- ప్రాజెక్టు శాంక్షన్ అయిన తేదీ నాటికి అమలులో ఉన్న టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌ల ప్రకారం ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్, ఫ్లోర్ ఏరియా రేషియోలకు అనుగుణంగా సిఆర్‌జెడ్ -II ప్రాంతాలలో మురికివాడల పునరభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి. అయితే ఈ ప్రాజెక్టులలో రాష్ట్ర ప్రభుత్వం, దాని ఏజెన్సీల వాటా 51 శాతానికి తగ్గకుండా ఉండాలి.
- సిఆర్‌జెడ్ -II ప్రాంతాలలో పాత, శిథిలమైన, సురక్షితం కాని భవనాల

పునరభివృద్ధి, పునర్నిర్మాణాలను అనుమతించటం జరుగుతుంది. భవనాల యజమానులు నేరుగా లేదా ప్రైవేటు డవలపర్‌ల సహాయంతో ఈ ప్రాజెక్టులను చేపట్టవచ్చు. సంబంధిత సమర్థ అధికార సంస్థ అనుమతి ఇచ్చిన తేదీకి అమలులో ఉన్న టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌లకు లోబడి ఈ నిర్మాణాలను చేపట్టాలి.

- గ్రేటర్ ముంబాయి ప్రాంత 'గ్రీన్ లంగ్'ల సంరక్షణ నిమిత్తం సిఆర్‌జెడ్ -II లోని అభివృద్ధి ప్రణాళికలలో సూచించిన అన్ని బహిరంగ ప్రదేశాలు, ఉద్యానవనాలు, క్రీడా స్థలాలను సిఆర్‌జెడ్ - III లుగా, అంటే 'నో డెవలప్‌మెంట్ జోన్'గా వర్గీకరించటం జరుగుతుంది. 15% కంటే తక్కువ ఎఫ్ఎస్ఐ ఉన్న వాటిని వినోదం, లేదా క్రీడా సంబంధ కార్యక్రమాల నిమిత్తం పౌర సదుపాయాలు, స్టేడియం, జిమ్నాజియం వంటి వాటి అభివృద్ధికి అనుమతించటం జరుగుతుంది. ఇళ్లు, వాణిజ్య సముదాయాలను ఆ ఖాళీ ప్రదేశాలలో అనుమతించరు.
- సిఆర్‌జెడ్ - II లోని స్థానిక కమ్యూనిటీల నివాస గృహాల పునర్నిర్మాణం లేదా రిపేరు పనులకు ప్రాథాన్యతా క్రమంలో సంబంధిత అధారిటీలు అనుమతి ఇవ్వవచ్చు.
- 1981 అభివృద్ధి ప్రణాళికలు లేదా సంబంధిత రికార్డులలో గుర్తించిన ప్రకారం కొలివాడ లేదా జాలర్ల సెటిల్‌మెంట్ ప్రాంతాలను మహారాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సిఆర్‌జెడ్ III గా ప్రకటించి, స్థానిక టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్ రెగ్యులేషన్‌లకు అనుగుణంగా ఆయా సెటిల్‌మెంట్‌లలో నివాస గృహాల నిర్మాణం, పునర్నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలను అనుమతించటం జరుగుతుంది.

## 3. గ్రేటర్ ముంబాయిలోని ఈ ప్రత్యేక సదుపాయాల దుర్వినియోగం జరగకుండా చూసే యంత్రాంగం ఏమిటి?

- సంబంధిత అధారిటీలు అనుమతి ఇచ్చిన పునరభివృద్ధి లేదా పునర్నిర్మాణ ప్రాజెక్టులకు సమాచార హక్కు చట్టం, 2005 వర్తిస్తుంది.
- మురికివాడల పునరావాస ప్రాజెక్టులను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సి అండ్ ఎజి) ఆఫ్ ఇండియా ఆడిట్ చేస్తుంది. శిధిలమైన, సురక్షితం కాని భవనాల పునర్నిర్మాణాల విషయంలో సి అండ్ ఎజి వద్ద నమోదయిన చట్టపరమైన ఆడిటర్‌లు ఆడిట్ నిర్వహిస్తారు.
- హై లెవల్ ఓవర్‌సైట్ కమిటీని మహారాష్ట్ర ప్రభుత్వం క్రమానుగత సమీక్షార్థం

ఏర్పాటు చేస్తుంది. ఆర్కిటెక్టులు, ప్లానర్లు, ఇంజనీర్లు, సివిల్ సొసైటీ, స్థానిక పట్టణ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన ప్రతినిధులు ఈ కమిటీలో ఉంటారు.

## 4. కేరళ కొరకు చేసిన ప్రత్యేక సదుపాయాలు ఏమిటి?

ప్రత్యేక తీర ప్రాంత పర్యావరణాన్ని కలిగివున్న కేరళలో బ్యాక్‌వాటర్‌లలో 300 ద్వీపాలు ఉన్నాయి. కేరళ రాష్ట్ర ప్రత్యేక భూభౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నోటిఫికేషన్‌లో ప్రత్యేక సదుపాయాలకు అవకాశం కల్పించటం జరిగింది.

కేరళ లోని బ్యాక్‌వాటర్‌లలో ఉన్న ద్వీపాలు సన్నటి భూభాగాలుగా ఉండటం వలన హై టైడ్ లైన్ నుంచి భూభాగం వైపునకు 50 మీటర్లకు సిఆర్‌జెడ్ ప్రాంతాన్ని కుదించటం జరిగింది. ఈ ప్రాంతం 'అభివృద్ధి చేయకూడని ప్రాంతం' కనుక ఇక్కడ కొత్త నిర్మాణాలను చేపట్టటానికి వీలు లేదు. అప్పటికే ఉన్న స్థానిక కమ్యూనిటీల నివాస గృహాలను బాగు చేయటం, లేదా పునర్నిర్మించటం చేయవచ్చు. ఫిషింగ్ జెట్టీ, చేపలను ఎండబెట్టే యార్డులు, వలలను బాగు చేసే యార్డులు, సాంప్రదాయ విధానాలతో చేపలను ప్రాసెస్ చేయటం, బోట్లను నిర్మించే యార్డులు, ఐస్ ప్లాంట్లు, బోట్లను బాగు చేసే యార్డుల వంటి ఫోర్‌షోర్ సదుపాయాలను 0-50 మీటర్ల పరిధిలో చేపట్టవచ్చు. హెచ్‌టిఎల్ నుంచి భూభాగం వైపు 50 మీటర్ల దూరానికి మించి ఉన్న స్థానిక సమూహాల నివాస గృహాలను స్థానిక పంచాయతీల అనుమతితో నిర్మించవచ్చు.

## 5. సుందర్‌బన్, జీవావరణపరంగా సున్నితమైన ఇతర ప్రాంతాలకు ఇచ్చిన ప్రత్యేక సదుపాయాలు ఏవి?

దేశం లోనే అతి పెద్ద మడ అడవులున్న ప్రాంతం సుందర్‌బన్. ఈ బయోస్ఫియర్‌లోనే దాదాపు 5 లక్షల మంది నివసిస్తున్నారు. పెరుగుతున్న సముద్ర మట్టం, వాతావరణ మార్పులతో సుందర్‌బన్ ప్రభావితమౌతోంది. దీనికితోడు మౌలిక సదుపాయాలు లేక స్థానికులు కష్టనష్టాలకు గురవుతున్నారు. సుందర్‌బన్, గుజరాత్ లోని గల్ఫ్ ఆఫ్ ఖంబాట్, గల్ఫ్ ఆఫ్ కచ్, మహారాష్ట్ర లోని మాల్వన్, ఆఖ్రా-రత్నగిరి, కర్నాటక లోని కార్వార్, కూండాపూర్, కేరళ లోని వెంబనాడ్, తమిళ నాడు లోని గల్ఫ్ ఆఫ్ మన్నార్, ఒరిస్సా లోని భీతర్‌కర్నికా, ఆంధ్ర ప్రదేశ్ లోని తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల లోని కోరింగా వంటి జీవావరణ పరంగా ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలకు నోటిఫికేషన్ క్రింద సమీకృత నిర్వహణ ప్రణాళికను రూపొందించే ప్రతిపాదన ఉంది. ఈ ప్రాంతాలను తీవ్రంగా దుర్బలమైన తీర ప్రాంతాలు (సివిసిఎ)గా ప్రకటించి, స్థానిక కమ్యూనిటీల ప్రమేయంతో వీటికి విడిగా సమీకృత నిర్వహణ

ప్రణాళికలను రూపొందించటం జరుగుతుంది. సమీకృత నిర్వహణ ప్రణాళికలను రూపొందించి, అమలు చేసే లోగా ఈ ప్రాంతాల లోని స్థానికులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని ఆయా సందర్భాలను అనుసరించి తీర ప్రాంత నిర్వహణ అథారిటీ అనుమతిస్తుంది.

## 6. గోవాకు ఇచ్చిన ప్రత్యేక సదుపాయాలు ఏవి?

గోవా రాష్ట్ర తీర ప్రాంతాల జీవావరణ సంరక్షణకు, సుస్థిర అభివృద్ధికి ప్రత్యేక సదుపాయాలను తీవ్రమైన నియంత్రణల యంత్రాంగంతో ఇవ్వటం జరిగింది. అవి క్రింది విధంగా ఉన్నాయి:

- తీరం వెంట నివసిస్తున్న జనాభా సాంప్రదాయ వృత్తి చేపలు పట్టటం, ఇతర సంబంధిత కార్యక్రమాలు కనుక జాలర్ల కమ్యూనిటీలకు జీవనోపాధికి అవసరమైన ప్రాథమిక మౌలిక సదుపాయాలను గోవా ప్రభుత్వం సమగ్రమైన సర్వే నిర్వహించిన తర్వాత కల్పించాలి.
- స్థానిక కమ్యూనిటీల నిర్మాణాల పునర్నిర్మాణం, రిపేర్ పనులను సిఆర్‌జెడ్‌లో అనుమతించటం జరుగుతుంది.
- ఆటుపోటు అలల ప్రభావానికి గురయ్యే, పర్యావరణ పరంగా సున్నితమైన లోతట్టు ప్రాంతాలయిన ఖజాన్ లాండ్‌లను గుర్తించి మ్యాప్ చేయాలి. ఖజానా ప్రాంతాల వెంబడి ఉండే మడ అడవులను సంరక్షించాలి. ఖజాన్ ప్రాంతాల నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాలి. ఖజాన్ భూముల్లో ఎటువంటి అభివృద్ధి పనులను అనుమతించటం జరగదు.
- అఖాతాలు, క్రీక్‌ల వెంబడి ఇసుక దిబ్బలు, బీచ్‌లను సర్వే చేసి మ్యాప్ చేయాలి. అటువంటి ఇసుక దిబ్బల ప్రాంతాల్లో ఎటువంటి కార్యక్రమాలను అనుమతించటం జరగదు.
- తాబేళ్ల సంతానాభివృద్ధి ప్రాంతాలుగా గుర్తించిన మాంద్రెం, మోర్జిం, గాల్గిబా, అగొండా వంటి బీచ్‌లను వన్య ప్రాణి సంరక్షణ చట్టం, 1972 క్రింద వాటిని పరిరక్షించటం జరుగుతోంది. ఈ బీచ్‌లను సర్వే చేసి వాటి సంరక్షణకు నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేయాలి. ఈ ప్రాంతాలలో ఎటువంటి అభివృద్ధి పనులను అనుమతించటం జరగదు.

# VIII. 1991 నోటిఫికేషన్ క్రింద ఉల్లంఘనలు, పెండింగ్ కేసుల బదిలీ

## 1. 2011 నోటిఫికేషన్ అమలులోకి వస్తే 1991 నోటిఫికేషన్ క్రింద నమోదైన ఉల్లంఘనలకు మినహాయింపు లభిస్తుందా?

లేదు. ఎంఓఇఎఫ్ ఆదేశానుసారం పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లోని సెక్షన్ 5 ప్రకారం చేపట్టవలసిన ప్రక్రియలకు సంబంధించి సిజెడ్ఎంఎలకు మార్గదర్శకాలను తాజా మ్యాపులు, శాటిలైట్ చిత్రాలు, సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ, నిర్ణీత కాల వ్యవధిలో చర్య నిమిత్తం ఇవ్వటం జరుగుతుంది.

2. 2011 నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత, 1991 నోటిఫికేషన్ క్రింద రూపొందించిన తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికల పరిస్థితి ఏమిటి?

సిఆర్‌జెడ్ నోటిఫికేషన్, 2011కు అనుగుణంగా కొత్త సిజెడ్ఎంపిలను అనుమతించే వరకు, తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 1991 క్రింద తయారు చేసిన సిజెడ్ఎంపిలను అనుసరించటం జరుగుతుంది.

## 3. తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 1991ని ఉల్లంఘిస్తూ కట్టిన నిర్మాణాలను (ఉదా: ఆదర్శ్) తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011 క్రమబద్ధీకరిస్తుందా?

లేదు. ఎంఓఇఎఫ్ ఆదేశానుసారం పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లోని సెక్షన్ 5 ప్రకారం చేపట్టవలసిన ప్రక్రియలకు సంబంధించి సిజెడ్ఎంఎలకు మార్గదర్శకాలను తాజా మ్యాపులు, శాటిలైట్ చిత్రాలు, సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ, నిర్ణీత కాల వ్యవధిలో చర్య నిమిత్తం ఇవ్వటం జరుగుతుంది.

# IX ద్వీప సంరక్షణ ప్రాంత నోటిఫికేషన్

## 1. ప్రత్యేకంగా ద్వీప సంరక్షణ ప్రాంత నోటిఫికేషన్, 2011 ఎందుకు అవసరం?

అండమాన్, నికోబార్‌లలో 500 దీవులు, లక్షద్వీప్‌లో 30 దీవులు ఉన్నాయి. దేశం లోనే సుసంపన్నమైన జీవవైవిధ్యానికి ఇవి కేంద్రాలుగా ఉన్నాయి. అండమాన్, నికోబార్ దీవులలో భూతల, సముద్ర జీవ వైవిధ్యం ఎక్కువగా ఉండటంతో పాటు 85 శాతం భూభాగాన్ని అడవులు ఆక్రమిస్తున్నాయి. కాగా లక్షద్వీప్ కొరల్ ఐలాండ్. ఈ దీవులు భౌగోళికంగా చిన్నవిగా

ఉండటం వలన 500 మీటర్ల సిఆర్‌జెడ్ నియంత్రణలు ఒకదానిపై ఒకటి వస్తాయి. కనుక అండమాన్, నికోబార్‌లలోని ఉత్తర అండమాన్, మధ్య అండమాన్, దక్షిణ అండమాన్, గ్రేట్ నికోబార్ మినహా మొత్తం దీవులకు వర్తించేలా ప్రత్యేకంగా నోటిఫికేషన్ జారీ చేయటం జరిగింది.

## 2. ఐపిజెడ్ నోటిఫికేషన్, 2011 లక్ష్యాలు ఏమిటి?

ఐపిజెడ్ నోటిఫికేషన్, 2011 ప్రధానమైన లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి :

- తీర ప్రాంతాలలో నివసిస్తున్న జాలర్లు, గిరిజనులు, ఇతర స్థానిక కమ్యూనిటీల జీవనోపాధి భద్రత
- తీర ప్రాంతాల సంరక్షణ, పరిరక్షణ
- తీర ప్రాంతాలలో సహజ విపత్తుల ప్రమాదాలు, గ్లోబల్ వార్మింగ్ వలన సముద్రమట్టాలు పెరగటం వంటి వాటిని పరిగణిస్తూ శాస్త్రీయ నియమాల ఆధారంగా సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించటం

## 3. ఐపిజెడ్ నోటిఫికేషన్, 2011 న్యాయపరిధి ఏమిటి?

ఉత్తర అండమాన్, మధ్య అండమాన్, దక్షిణ అండమాన్, గ్రేట్ నికోబార్ - ఈ నాలుగు దీవులకు సముద్ర తీరం వెంబడి హెచ్‌టిఎల్ నుంచి 500 మీటర్ల వరకు నోటిఫికేషన్ వర్తిస్తుంది. అండమాన్, నికోబార్ లోని ఇతర దీవులకు, లక్షద్వీప్‌లలో మొత్తం దీవుల విస్తీర్ణంతో పాటు 12 నాటికల్ మైళ్ల జల విస్తీర్ణం కూడా నోటిఫికేషన్ పరిధిలోకి వస్తుంది.

**4. ఈ దీవుల నిర్వహణకు సహజ విపత్తుల తరచుదనాన్ని పరిగణించటం జరిగిందా?**

అవును. అండమాన్, నికోబార్ దీవులు భూకంపాలు, సునామీ, తుపానుల వంటి సహజ విపత్తులకు గురవుతూ ఉంటాయి. అన్ని సహజ విపత్తులు, పర్యావరణాంశాలను సమీకృత ద్వీప నిర్వహణ ప్రణాళికలు (ఐఐఎంపిలు) పరిగణన లోకి తీసుకొంటాయి. ఐఐఎంపిల తయారీకి అవసరమైన మార్గదర్శకాలను నోటిఫికేషన్‌లో పేర్కొనటం జరిగింది.

# X.సారాంశం:తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011 - తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 1991 ల పోలిక

## 1. తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011 లోని ప్రధానమైన, కొత్త ప్రొవిజన్‌లు ఏవి?

(i) సముద్రం లోని 12 నాటికల్ మైళ్ల ప్రాంతం, క్రీక్, నది, నదీముఖద్వారం వంటి

జలాశయాల మొత్తం జల విస్తీర్ణం ఈ నోటిఫికేషన్ ద్వారా నియంత్రించబడుతుంది.

(ii) స్థానిక కమ్యూనిటీల జీవనోపాధి, ఆస్థులతో సహా తీరం వెంట ఉన్న మౌలిక సదుపాయాలను కాపాడేందుకు, సర్వే ఆఫ్ ఇండియా దీనిని డీమార్కేట్ చేసే హాని రేఖను ప్రవేశపెట్టటం జరిగింది.

(iii) పర్యావరణ, సామాజికాంశాలను దృష్టిలో ఉంచుకొని గ్రేటర్ ముంబాయి, కేరళ, గోవా, తీవ్రంగా దుర్బలంగా ఉన్న ప్రాంతమైన సుందర్‌బన్ లకు ప్రత్యేక సదుపాయాలను కల్పించటం జరిగింది.

(iv) మానవ కార్యకలాపాల వలన తీర ప్రాంతాల్లో చోటుచేసుకొంటున్న నేల కోతను దృష్టిలో ఉంచుకొని తాజా శాటిలైట్ చిత్రాల ఆధారంగా తీర రేఖను మ్యాప్ చేసి, 'తీవ్ర క్షయం', 'మధ్యస్థ క్షయం', 'తక్కువ లేదా స్థిర ప్రాంతాలు'గా వర్గీకరించటం జరుగుతుంది. తీవ్రంగా క్షయానికి గురవుతున్న ప్రాంతాలలో తీర ప్రాంత అభివృద్ధికి అనుమతి ఉండదు.

(v) జాలర్లు, ఇతర స్థానిక కమ్యూనిటీల పెరుగుతున్న ఇళ్ల అవసరాలను తీర్చేందుకు హై టైడ్ లైన్ నుంచి 200 మీటర్లుగా ఉన్న 'అభివృద్ధి చేపట్టకూడని ప్రాంతం'ను 100 మీటర్లకు తగ్గించటం జరిగింది.

**2. తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011లో కొనసాగించిన తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 1991లోని ప్రావిజన్‌లు ఏవి?**

(i) సీ ఫ్రంట్ వెంట హైటైడ్ లైన్ నుంచి 500 మీటర్లు, అలల ప్రభావానికి గురయ్యే జలాశయాల వెంట హైటైడ్ లైన్ నుంచి 100 మీటర్ల పరిధిని కొనసాగించటం జరిగింది.

(ii) తీర నియంత్రణ ప్రాంతాల వర్గీకరణ - సిఆర్‌జెడ్ I (జీవావరణపరంగా సున్నితమైనవి), సిఆర్‌జెడ్ II (పట్టణ ప్రాంతాలు), సిఆర్‌జెడ్ III (గ్రామీణ ప్రాంతాలు) లను కొనసాగించటం జరిగింది.

(iii) తీర నియంత్రణ ప్రాంతం - I, II, III లను డీమార్కేట్ చేస్తూ తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికలను రూపొందించే విధానం కొనసాగింది.

## 3. తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 1991లో ఉండి; తీర నియంత్రణ ప్రాంత నోటిఫికేషన్, 2011 నుంచి తొలగించిన ప్రధానమైన ప్రావిజన్‌లు

(i) తీర నియంత్రణ ప్రాంతాల్లో మరే ఎస్ఇజెడ్ ప్రాజెక్టులకు అనుమతి లేదు.

(ii) ప్రత్యేకమైన భూభౌగోళిక పరిస్థితులు, పర్యావరణ సున్నితత్వం, ద్వీప ప్రజల అవసరాలను తీర్చటం కోసం అండమాన్, నికోబార్, లక్షద్వీప్‌లకు సంబంధించిన నియంత్రణలను

తొలగించి, ఐపిజెడ్ నోటిఫికేషన్ పేరిట ప్రత్యేక నోటిఫికేషన్‌ను జారీ చేయటం జరిగింది.

(iii) సిఆర్‌జెడ్ - III లో గ్రామీణ కమ్యూనిటీల ఇళ్ల విస్తరణపై ఉన్న ఆంక్షలను తొలగించటం జరిగింది.